# సాక్షి రంగారెడ్డి

బుధవారం । 27 । సెప్టెంబర్ । 2023






## అభివృద్ధిలో అగ్రగామిగా..

అభివృద్ధిలో ఇబ్రహీంపట్నం అగ్రగామిగా నిలుస్తోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. 8లో▸



## పేదలకు వైద్య సేవలు

ఆరోగ్యరథం వైద్యసేవలతో పేదలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. 8లో▸



## నిర్లక్ష్యమేల?

పాలక వర్గాలు తమను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 8లో▸

## న్యూస్‌రీల్

### మైసిగండి హుండీ లెక్కింపు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

**కడ్తాల్:** మైసిగండి మైసమ్మ దేవత, శివరామాలయ దేవస్థానం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్ సమక్షంలో లెక్కించిగా 54 రోజులకు రూ.10,03,830లను భక్తులు కానుకలుగా సమర్పించారు. ఈ నగదును కెనరా బ్యాంకు కడ్తాల్ బ్రాంచ్‌లో డిపాజిట్ చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ స్నేహలత, ట్రస్టీ శిరోలీ, ఆలయ అర్చక సిబ్బంది తదితరులు ఉన్నారు.

### సహనమే ప్రధానం

డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వర రావు



వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ

**షాద్‌నగర్‌రూరల్/కొందుర్గు:** ఆస్పత్రికి వచ్చే రోగులతో సహనంగా మెలగాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమ పరిశీలనలో భాగంగా ఆయన మంగళవారం కొందుర్గు, షాద్‌నగర్, చించోడ్, నందిగామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్స్ కొరత ఉన్నందున మహిళల రక్త, మూత్ర నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాల్సిన బాధ్యత ఏఎన్‌ఎంలు, స్టాఫ్ నర్స్‌లు చూసుకోవాలన్నారు. ఆన్‌లైన్ డాటా, వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తిచేయాలని సూచించారు. కొందుర్గులో స్టాఫ్ నర్స్‌ల కొరత ఉందని డాక్టర్ అమ్రిత వివరించారు. ఇందుకు స్పందించిన ఆయన డిప్యూటేషన్‌పై సిబ్బందిని పంపిస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు కేసీఆర్ కిట్, కంటి వెలుగు డబ్బులు అందడం లేదని విలేకరులు ప్రశ్నించగా.. తాము ప్రభుత్వానికి నివేదిక పంపామని నిధులు విడుదలవ్వగానే పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ తులసి, డాక్టర్ తబుసమ్, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాసులు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, సూపర్ వైజర్లు ఉదియా, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

### దేశానికే ఆదర్శం తెలంగాణ

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



దేవుని పడకల్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న జైపాల్‌యాదవ్ తదితరులు

**తలకొండపల్లి:** అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని దేవుని పడకల్ మమత్‌ఖాన్ చెరువులో స్థానిక నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకార సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిర్మణి నిర్మలాశ్రీ శైలంగౌడ్, సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, స్వామిగౌడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తి తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ సాధనే ధ్యేయం

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గణేశ్‌గుప్తా

**షాద్‌నగర్/షాద్‌నగర్‌రూరల్/కొత్తూరు:** ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఈ నెల 30న నగరంలోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన కార్పొరేషన్ సాధన దీక్షను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గణేశ్‌గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో, కొత్తూరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ సాధనకు ఏళ్ల నుంచి పోరాడుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్య వైశ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. విద్య, వ్యాపారం, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని పార్టీలు మొత్తమే పట్టించుకోవడం లేదని అటువంటి పార్టీలను తాము పట్టించుకోమన్నారు. ఈ సమావేశంలో మహాసభ జిల్లా కార్యదర్శి సురేశ్, యాదగిరి, మురళి, జగదీశ్వర్, కొత్తూరు మండల అధ్యక్షుడు దయానంద్‌గుప్తా, వజ్రలింగం, మహేందర్, నరేందర్, మురళీధర్, రాజు, శివకుమార్, మనోహర్ పాల్గొన్నారు.



మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన చంద్రయాణ్ గణపతి

## చంద్రయాన్.. గజానన్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లిలో ప్రతిష్ఠించిన చంద్రయాన్–3 నమూనా గణపతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గ్రామానికి చెందిన అల్లం కుమార్ గౌడ్(చంటి) ప్రతీ ఏడాది విభిన్న ఆకృతుల్లో గణనాథులను ఏర్పాటు చేస్తున్నాడు. చంద్రయాన్–3పై అవగాహన కల్పించేందుకే ఈ తరహా గణేశుడిని ఏర్పాటు చేశానని చంటి చెప్పాడు. గతంలో కొబ్బరికాయ నమూనా, ప్రకృతి గణనాథులను ప్రతిష్ఠించి విభిన్నతను చాటుకున్నాడు.

– పహాడీషరీఫ్

## రాష్ట్రంలో పచ్చదనం భేష్

- హరితహారం సత్ఫలితాలనిస్తోంది
- సీఎస్ శాంతికుమారి
- దక్కన్ ఉడ్స్ అండ్ ట్రయల్స్ వర్క్‌షాప్ ప్రారంభం

**మొయినాబాద్ రూరల్:** హరితహారంలో భాగంగా గడిచిన ఐదేళ్లలో తెలంగాణలో సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు 300 కోట్ల మొక్కలు నాటించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ సమీపంలోని మృగవని రెస్టారెంట్‌లో నిర్వహించిన దక్కన్ ఉడ్స్ అండ్ ట్రయల్స్ వర్క్‌షాప్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఉన్నతాధికారులకు రెండు రోజుల పాటు పలు అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అడవులు 7.7 శాతం పెరిగాయన్నారు. దీంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయన్నారు. కేరళ, రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పచ్చదనం బాగుందని తెలిపారు. జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డులే తెలంగాణ ప్రగతికి సాక్ష్యాలని స్పష్టంచేశారు. ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని సూచించారు. టీఎస్‌పీడీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ సాధనకు సీఎం కేసీఆర్ నిర్విరామంగా పని చేస్తున్నారన్నారు. అన్ని జిల్లాల్లో ఎకో టూరిజం ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీఎస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్‌పీడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, కన్జర్వర్ ఫారెస్ట్ హోప్ దూబేరియల్ అధికారులు పాల్గొన్నారు.




వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సీఎస్ శాంతికుమారి



ఫార్మాసిటీ కోసం తాడిపర్తి-కుర్మిద్ద మధ్య సేకరణకు నిర్ణయించిన పట్టా భూములు

## రైతులకు 'విరాసత్' చిక్కులు

- మీ సేవలో స్లాట్ బుక్.. తహసీల్దార్ కార్యాలయంలో రిజెక్ట్
- 250కి పైగా స్లాట్లు పెండింగ్
- రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు కోల్పోతున్న రైతులు

**యాచారం:** కుర్మిద్ద గ్రామానికి చెందిన భంగి శివర్గం ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి పేరు మీద గ్రామంలో సర్వే నంబరు 121, 130, 131, 132లలో 0.3667 ఎకరాల పట్టా భూమి ఉంది. దీంతో ఆయన భార్య భంగి సంతోష్‌కుమారి విరాసత్ కోసం మీ సేవలో స్లాట్ బుక్ చేసుకుంది. ఈ నెల 16న విరాసత్‌కు స్లాట్ బుక్ కాగా యాచారం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డిని కలిస్తే ఆ భూమి ఫార్మాసిటీలో ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చేంత వరకు మేమేం చేయలేమని చెప్పారు. దీంతో ఆమె కన్నీటితో వెనుదిరిగింది. నియోజకవర్గంలోని అనేక మందిది ఇదే దుస్థితి.

**టీఎస్ఐఐసీ పేరిట పట్టా భూములు**

ఫార్మాసిటీ కోసం మండల పరిధిలోని కుర్మిద్ద, తాడిపర్తి, నానక్‌నగర్, నక్కర్తమేడిపల్లి గ్రామాల్లో దాదాపు 9,851 ఎకరాల అసైన్డ్, పట్టా భూములను సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. ఆయా గ్రామాల్లో ఇంకా మూడు వేల ఎకరాల పట్టా భూమిని సేకరించాల్సి ఉంది. ఫార్మాసిటీకి పట్టా భూమిని ఇవ్వడానికి ఇష్టపడని రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో అధికారులు ధరణిలో రైతుల భూరికార్డులను హోల్డ్‌లో పెట్టారు. 1,966 ఎకరాల పట్టా భూమికి అవార్డు పాస్ చేసి ఆ భూమికి సంబంధించిన పరిహారాన్ని ఆథారిటీలో జమ చేశారు. ఇలా వందలాది ఎకరాల భూమికి సంబంధించిన రైతుల పేర్లకు బదులుగా టీఎస్ఐఐసీ పేరు మీదనే ధరణిలో నమోదు అవుతున్నాయి. గతేడాది హైకోర్టు ఉత్వర్వులతో ధరణి రికార్డుల్లో ఉన్న టీఎస్ఐఐసీ పేరు తీసేసి కొద్ది మంది రైతుల పేర్ల మీద రికార్డులను మార్చేశారు. నేటికి వందలాది ఎకరాల పట్టా భూమి టీఎస్ఐఐసీ పేరు మీదనే నమోదై ఉంది. రికార్డుల్లో టీఎస్ఐఐసీ పేరు మీద పట్టా భూములుండడంతో రైతులకు రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు అందడం లేదు. తాజాగా హైకోర్టు కొన్ని భూసేకరణ నోటిఫికేషన్లు రద్దు చేసింది. దీంతో అధికారులు భూసేకరణపై ఎలా ముందుకు వెళ్లాలనే ఆలోచనలో పడ్డారు.

### 400 ఎకరాలు హోల్డ్

మా పట్టా భూములకు సంబంధించి మా(మృతి చెందిన వారి పేరిట ఉన్న భూములు) పెద్దల భూములను మాకు విరాసత్ అయ్యేలా చూడండి అంటూ రెవెన్యూ అధికారులను వేడుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు ధరణిలో భూరికార్డులను హోల్డ్‌లో పెట్టిన కొన్ని సర్వే నంబర్లపై ఉన్న భూములకు విరాసత్, రిజిస్ట్రేషన్ల కోసం మీ సేవల్లో స్లాట్లు బుక్‌వుతున్నాయి. దీంతో దాదాపు 250కి పైగా కుటుంబాలు తమ పెద్దల భూములను తమ పేర్లపై విరాసత్ చేయాలని మీ సేవల్లో స్లాట్ బుక్ చేసుకున్నారు. దాదాపు 400 ఎకరాలకు పైగా విరాసత్, రిజిస్ట్రేషన్ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించారు. డబ్బు వాపస్ రాకపోవడం, విరాసత్‌లు, రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారు.

### రూ.లక్షన్నర ఖర్చు చేశాం



కుర్మిద్దలో మా తండ్రి బాకారం జంగారెడ్డి పేరుమీద 14.23 ఎకరాల పట్టా భూమి ఉంది. ఏడాది క్రితం ఆయన చనిపోయారు. మా తండ్రి పేరిట ఉన్న భూమిని నాతో పాటుగా నా తోబుట్టువుల పేరిట విరాసత్ కోసం తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. ఇప్పటికి రూ.లక్షన్నరకు పైగా ఖర్చు చేశాం.

– బాకారం వీరారెడ్డి, రైతు కుర్మిద్ద

### న్యాయం చేసేందుకు కృషి



ఫార్మాసిటీకి భూములు సేకరించే గ్రామాల్లోని పట్టా భూములకు విరాసత్, రిజిస్ట్రేషన్లు చేయకూడదనే ఉన్నతాధికారుల సూచనలు ఉన్నట్లు తెలిసింది. నేను ఇటీవలే చార్జ్ తీసుకున్నా. చాలా మంది రైతులు మీ సేవల్లో స్లాట్లు బుక్ చేసుకుని వస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తా.

– బి.శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్, యాచారం

## విజృంభిస్తున్న విష జ్వరాలు

విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. వాతావరణ మార్పులకు తోడు దోమల బెడద ఇబ్బంది పెడుతోంది. జ్వరంతో పాటు వాంతులు, విరేచనాలు, కాళ్లు, కీళ్ల నొప్పులు తదితర లక్షణాలుంటున్నాయి. ప్రతీ కుటుంబంలో ఒకరిద్దరికి ఖచ్చితంగా జ్వరం ఉంటోంది. ఒక్కరికి వస్తే అందరికీ సోకుతోంది.

**మంచం పట్టిన గ్రామాలు**

- కిటకిటలాడుతున్న ఆస్పత్రులు
- యాచారం సీహెచ్‌సీలో సొమ్మసిల్లిన రోగులు
- ఆరుగురు వైద్యులకు విధుల్లో ఒక్కరే



ఓపీ విభాగంలో వేచియున్న రోగులు, సహాయకులు

**యాచారం:** విషజ్వరాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. రోజుల తరబడి జ్వరాలు తగ్గకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. జ్వరాలకు తోడు వాంతులు, విరేచనాలు, కాళ్లు, కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు ఆశవర్కర్లు సమ్మెలో ఉండడంతో తీవ్రత పెరుగుతోంది. మండల పరిధిలోని 24 గ్రామాల్లో ఇదేతీరు.

**ఓపీ కిటకిట**

యాచారం సీహెచ్‌సీ(సామాజిక ఆరోగ్య కేంద్రం) పరిధిలోని మల్కీజ్‌గూడ, నస్దిక్‌సింగారం, గాండ్లగూడెం, యాచారం, చింతపట్ల, మాల్, నక్కర్తమేడిపల్లి, గునుగల్, నందివనపర్తి, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, కొత్తపల్లి, తాడిపర్తి, చింతుల్ల, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో కుటుంబ సభ్యులంతా జ్వరాల బారిన పడుతుండడంతో భయాందోళన చెందుతున్నారు. సీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల నుంచి మంగళవారం దాదాపు 350మందికి పై ఔట్ పేషంట్ విభాగానికి వచ్చారు. ఆస్పత్రి పరిసరాలన్నీ రోగులతో కిటకిటలాడాయి. పలువురు రోగులు గంటల కొద్దీ నిరీక్షించి సొమ్మసిల్లారు. కాగా ఆస్పత్రిలో ల్యాబ్ సేవలు అందుబాటులో లేక వైద్యులు సూచించిన మందులు తీసుకుని వెనుదిరుగుతున్నారు.


**అప్‌గ్రేడ్ అయినా మారని తీరు**

యాచారం ప్రభుత్వాస్పత్రి సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ అయ్యాక రాష్ట్ర వైద్య విధాన పరిషత్ నిబంధనల ప్రకారం నిత్యం ఆరుగురు వైద్యులు ఉండేలా ఉన్నతాధికారులు నిర్ణయించారు. కానీ మంగళవారం ఒక్క వైద్యురాలే విధుల్లో ఉండడంతో ఆమె తీవ్ర ఇబ్బంది పడ్డారు. సిబ్బంది తీరుపై మండిపడిన రోగులు ఆందోళనకు దిగారు. సీహెచ్‌సీ పరిధి గ్రామాలతో పాటుగా మంచాల మండల పరిధిలోని చీదేడు, దాద్‌పల్లి, వెంకటేశ్వరతండా, ఇబ్రహీంపట్నం మండలంలోని పెద్దతుల్ల, కందుకూరు మండల పరిధిలోని మీరాఖాన్‌పేట, మాడ్గుల్ మండల పరిధిలోని నాగిళ్ల, కొల్కులపల్లి, కడ్తాల్ మండల పరిధిలోని సరికొండ, పల్లెచల్కతండా తదితర గ్రామాల నుంచి విషజ్వరాల బారిన పడిన రోగులు వచ్చారు.

**ప్రవేట్ ఆస్పత్రుల్లో జేబుల గుల్లా**

విషజ్వరాల కారణంగా ప్రవేట్ ఆస్పత్రులు కూడ రోగులతో రద్దీగా మారాయి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలనే సాకుతో ఉన్న ప్రవేట్ ఆస్పత్రుల యజమాన్యాలు రక్త పరీక్షల పేరుతో రకరకాల పరీక్షలు చేయిస్తు రూ. వేలల్లో ఫీజులు గుంచుతున్నారు. మాల్‌లోని నాలుగైదు ప్రవేట్ ఆస్పత్రుల్లో నిత్యం వందలాది మంది రోగుల నుంచి రూ. లక్షలాధి నిధులను రక్త పరీక్షల పేరుతో లాగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. సీరియస్‌గా ఉంటే చాలు ఐసీయూలో పెట్టి అడ్వాన్స్‌ల కింద రూ. లక్షలాధి వసూల్ చేస్తున్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు కూడ వచ్చిరాని వైద్యం చేస్తు పేద ప్రజలకు పిండి పిప్పిచేస్తున్నారు. యాచారంలో పేరుకే సీహెచ్‌సీ ఆస్పత్రి కాని పూర్తి స్థాయిలో వైద్యులు ఉండకపోవడం, రక్త పరీక్షలు, కావాల్సిన మందులు లేకపోవడం వల్ల ప్రజలకు శాపంగా మారింది.


### వారం రోజులుగా జ్వరం



వారం రోజులుగా తీవ్ర జ్వరం పట్టుకుంది. తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తుంది. ఏం తినాలనిపించడం లేదు. నీరసంగా ఉంటుంది. తలనొప్పిగా ఉంటుంది. ఒంట్లో శక్తి లేకుండా పోతుంది. పొద్దుగాల వస్తే మధ్యాహ్నం అయింది డాక్టర్ చేసేందుకు.

– అనూష, గాండ్లగూడెం


### వాంతులు, విరేచనాలు



నాలుగైదు రోజులుగా వాంతులు, విరేచనాలు అవు తున్నాయి. తీవ్ర జ్వరం ఉంటుంది. కాళ్లు, కీళ్లు లాగేస్తున్నాయి. తినాలనిపించడం లేదు. ఏం చేయాలో తోచడం లేదు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లేందుకు డబ్బులు లేవు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చాను.

– ముత్యాలు, నస్దిక్‌సింగారం

### జ్వరాలతో వస్తున్నారు



వారం రోజులుగా జ్వర బాధితులు ఆస్పత్రికి వస్తున్నారు. కాళ్లు, కీళ్ల నొప్పులు, వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. మంగళవారం నేను మాత్రమే సేవలు అందించా. రోగుల వివరాలు తెలుసుకుని మందులు ఇవ్వడం ఆలస్యమవుతోంది.

– రాజ్యలక్ష్మి, వైద్యురాలు, సీహెచ్‌సీ యాచారం

## ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**ఇబ్రహీంపట్నం రూరల్:** రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. మంగళవారం ఆమె అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్, రవాణా, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. జాతీయ రహదారులపై ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, కారణాలను గుర్తించాలన్నారు. పోలీస్, ఆర్అండ్‌బీ, రోడ్డు ట్రాన్స్‌పోర్టు శాఖలు సమన్వయంతో ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. మలుపులు, కల్వర్టులు ఎత్తు పల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి కారణాలను గుర్తిస్తే సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, ఇతర ప్రైవేటు వాహనాల ఆపరేటర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ ఎల్.ఈ నాయక్, ఆర్టీఓ రఘునందన్‌గౌడ్, సైబరాబాద్ అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్‌రెడ్డి, శంషాబాద్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, అర్అండ్‌బీ ఈఈ శ్రవణ్ ప్రకాశ్, ఈఈ ఆర్ అండ్‌బీ ఎన్‌హెచ్ ధర్మారెడ్డి, జీహెచ్‌ఎంసీ అధి కారులు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రతిమాసింగ్ తదితరులు

**కలెక్టరేట్‌లో ఐలమ్మ జయంతి**

చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి విమలాదేవి, జిల్లా అసిస్టెంట్ బీసీ అభివృద్ధి అధికారి నీరజారెడ్డి, నాయకులు మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యరథంతో పేదలకు వైద్య సేవలు

**ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**చేవెళ్ల:** ఆరోగ్యరథం వైద్యసేవలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని ఊరేళ్లలో మంగళవారం ఆరోగ్యరథం వైద్యసేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందుబాటులో వైద్యసేవలు ఉన్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆరోగ్యరథంలో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారని సూచించారు. వైద్యపరీక్షలు చేసి ప్రతి ఒక్కరికి హెల్త్‌కార్డులు అందిస్తారని, దీంతో మీ ఆరోగ్యం మీ చేతులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ శివప్రసాద్, సర్పంచ్ జహంగీర్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్, శివకుమార్, చందు, వెంకటేశంగుప్తా, నరేందర్, రవికాంత్‌రెడ్డి, చంద్రశేఖర్, గని, నాగార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, తెలుగు వెంకటేశ్, మహేశ్, చాన్‌పాష, భ్రమరాంబ ఉన్నారు.



ఆరోగ్యరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీపీ

## బాలికపై అఘాయిత్యం

**శంకర్‌పల్లి:** బాలికపై ఓ యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన శ్రీకాంత్ మైనర్ బాలిక(16)కు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోకిల పోలీసులు కేసు నమోదు చేసుకొని శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## విద్యుత్ షాక్‌తో పెయింటర్ మృతి



మహేందర్ మృతదేహం

**షాబాద్:** విద్యుత్ షాక్‌తో పెయింటర్ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చందనవెల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన చెవిటి మహేందర్(55) పెయింటింగ్ పని చేస్తు జీవిస్తున్నాడు. చందనవెల్లి గ్రామానికి చెందిన చాకలి సత్తయ్య ఇంటి వద్ద గత మూడు రోజులుగా పెయింటింగ్ పనిచేస్తున్నాడు. రోజులాగే మంగళవారం కూడా పెయింటింగ్ వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇనుపరాడ్ ఇంటిపైన ఉన్న విద్యుత్ వైర్లకు తగలడంతో మహేందర్‌కు షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య, కుమారులు బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా ఇబ్రహీంపట్నం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- ఎల్మినేడులో రూ.3.8 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపించిన సర్పంచ్



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం రూరల్:** అభివృద్ధిలో ఇబ్రహీంపట్నం అగ్రగామిగా నిలుస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎల్మినేడులో మంగళవారం రూ.3.8 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. గ్రామంలోకి రాగానే ఎమ్మెల్యేకు సర్పంచ్ అశోకవర్ధన్‌రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి , పూలవర్షం కురిపించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నాలుగు మున్సిపాలిటీలు, నాలుగు మండలాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పటికే 85 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు అద్దంలాగా తయారయ్యాయని అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అస్పత్రిని రూ.37 కోట్లతో 100 పడకల అస్పత్రిగా తీర్చిదిద్దడానికి సాంకేతిక అనుమతులు వచ్చాయని తెలిపారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వారం రోజుల్లో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించుకుంటామన్నారు. తన సొంత గ్రామంలో పనులు ఆలస్యంగా చేయించానని చెప్పారు. ప్రజలంత సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు . కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకట ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మార్తా, మాజీ ఎంపీటీసీ రాములు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ ఇంద్రాసేనారెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE :: R.R. DISTRICT :: AT SHADNAGAR
O.S. No. 578 OF 2022

**BETWEEN:**
Indirala Pavani @ Indrala Pavani and others ...PLAINTIFFS
AND
1. The Tahsildar, Farooqnagar Mandal
2. All Concerned ...DEFENDANTS

**To**
**All Concerned**

Take notice that the Plaintiffs herein have filed the above Suit for declaration to declare them as legal heirs and successors of deceased Indrala @ Indirala Vijaya Kumar, who are widow and children of the said deceased who died on 13-07-2019, in respect of the Suit **Schedule "A" Property** open Plot No.125, admeasuring 133.33 Sq. Yds., equivalent to 111.47 Sq. Mtrs., the layout known as the Grandeur Shadnagar-10", in Sy.No.180/E, 180/EE, 178/A, 173/EE, 175, 179/EE, 174/A, 171, 174, 171/A, 174/E, 171/AA, 170 situated at Chilakamarri Village and Gram Panchayat, Farooqnagar Mandal, Ranga Reddy District (erstwhile Mahaboobnagar District), bounded by North: Plot No.126; South : Plot No.124; East: 33'Wide Road and West: Plot No.128. **Schedule "B" Property** open Plot No.126, admeasuring 266.66 Sq. Yds., equivalent to 222.95 Sq. Mtrs., in the layout known as THE GRANDEUR SHADNAGAR, Phase-I, in Sy.No.180/E, 180/EE, 178/A, 173/EE, 175, 179/EE, 174/A, 171, 174, 171/A, 174/E, 171/AA, 170 situated at Chilakamarri Village and Gram Panchayat, Farooqnagar Mandal, Ranga Reddy District, bounded by **North:** 40' Wide Road; **South:** Plot No.125; **East:** 33' Wide Road and **West:** Plot No.127. **Schedule "C" Property** open Plot No.127, admeasuring 266.66 Sq. Yds., equivalent to 222.95 Sq. Mtrs., in the layout known as THE GRANDEUR SHADNAGAR, Phase-I, in Sy.No.180/E, 180/EE, 178/A, 173/EE, 175, 179/EE, 174/A, 171, 174, 171/A, 174/E, 171/AA, 170 situated at Chilakamarri Village and Gram Panchayat, Farooqnagar Mandal, Ranga Reddy District bounded by **North:** 40' Wide Road; **South:** Plot No.128; **East:** Plot No.126 and **West:** 33' Wide Road. **Schedule "D" Property** open Plot No.128, admeasuring 133.33 Sq. Yds., equivalent to 111.47 Sq. Mtrs., in the layout known as THE GRANDEUR SHADNAGAR, Phase-I, in Sy.No.180/E, 180/EE, 178/A, 173/EE, 175, 179/EE, 174/A, 171, 174, 171/A, 174/E, 171/AA, 170 situated at Chilakamarri Village and Gram Panchayat, Farooqnagar Mandal, Ranga Reddy District, bounded by **North:** Plot No.127; **South:** Plot No.129; **East:** Plot No.125 and **West:** 33' Wide Road. **Schedule "E" Property** open Plot No.130, admeasuring 133.33 Sq. Yds., equivalent to 111.47 Sq. Mtrs., in the layout known as THE GRANDEUR SHADNAGAR, Phase-I, in Sy.No.180/E, 180/EE, 178/A, 173/EE, 175, 179/EE, 174/A, 171, 174, 171/A, 174/E, 171/AA, 170 situated at Chilakamarri Village and Gram Panchayat, Farooqnagar Mandal, Ranga Reddy District, bounded by **North:** Plot No.129; **South:** Plot No.131; **East:** Plot No.123 and **West:** 33' Wide Road. The above case is posted to 4-10-2023 for your appearance. If anyone having any objection, hereby directed to appear before this Hon'ble Court on 4-10-2023 at 10.30 A.M. by personally or through an advocate, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//

Sd/- S.RAMESH GUPTA & Associates Advocates
Off: 16-11-740/9/7, Plot No.104, Ranjit Towers, Dilsukhnagar, Hyd-60. Cell: 9848045065
Counsel for the Plaintiffs

## పెద్దఅంబర్‌పేట ఔటర్‌పై
# ఘోర రోడ్డు ప్రమాదం

**కంటైనర్‌ను ఢీకొన్న కారు ..యువకుడి మృతి**



మృతి చెందిన జీవన్‌రెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్:** పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఅండ్‌టీ కాలనీకి చెందిన సింగిరెడ్డి జీవన్‌రెడ్డి (23) సోమవారం సాయంత్రం తన కారులో ఘట్‌కేసర్ నుంచి ఔటర్ మీదుగా చంద్రాయణగుట్టకు వెళ్లేందుకు వస్తుండగా మార్గ మధ్యలోకి రానే తన కారుకు ముందుగా వెళ్తున్న ఓ కంటైనర్ డ్రైవర్ తన వాహనాన్ని ఎలాంటి సిగ్నల్స్ ఇవ్వకుండానే అకస్మాత్తుగా వేగాన్ని తగ్గించడంతో అదే వేగంతో వస్తున్న జీవన్‌రెడ్డి తన కారును కంటైనర్‌కు బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో జీవన్‌రెడ్డికి తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా, కారు కంటైనర్ కిందికి దూసుకుపోవడంతో నుజ్జునుజ్జయింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

**కడ్తాల్:** మత్స్యకారుల సంక్షేమాభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గుర్లకుంట చెరువు, గోవిందాయిపల్లి తండా కొత్తచెరువులో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తాలతో కలిసి చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తులతో ఉపాధి పొందుతున్న వారి ఆర్థికాభివృద్ధికి, ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి కడ్తాల్ మండలంలోని 42పైగా చెరువులు, కుంటల్లో 6 లక్షల 50 వేల చేప పిల్లలను పెంచేందుకు మత్స్యశాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి డీసీఎం వాహనాలతో పాటు, టీవీఎస్ వాహనాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్, వైస్‌ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, యువజన సంఘాల అధ్యక్షుడు రాఘవేందర్, ముదిరాజ్ కులస్తులు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీజేపీ నేత కుమార్‌గౌడ్**

**అబ్దుల్లాపూర్‌మెట్:** మండలం పరిధిలోని బాటసింగారంలోని లేఅవుట్‌లో ప్రజావసరాల కోసం వదిలిన సుమారు ఎకరం ఖాళీ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ గీతా మోర్చా అబ్దుల్లాపూర్‌మెట్ మండల కో కన్వీనర్ గడ్డం కుమార్‌గౌడ్ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 376/5,14,16,18,19,21ల్లోని స్థలంలో మైలా రాంరెడ్డి అనే వ్యక్తి 25ఏళ్ల క్రితం లేఅవుట్‌ను చేసి ప్లాట్లుగా విక్రయించడంతో పాటు సుమారు 1 ఎకరం స్థలాన్ని ప్రజావసరాల కోసం వదిలిపెట్టాడు. ఆ స్థలానికి కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారంటూ పంచాయతీ కార్యదర్శికి, సబ్‌రిజిస్ట్రార్‌లకు ఫిర్యాదు చేసినట్లు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. స్థలం ఆక్రమణకు గురికాకుండా పంచాయతీ బోర్డును ఏర్పాటు చేయాలని పాలకవర్గ సభ్యులు ఈనెల 15వ తేదీన తీర్మానం చేశారు. తీర్మానాన్ని పట్టించుకోకుండా సర్పంచ్ లతాశ్రీ, పంచాయతీ కార్యదర్శి ఆక్రమణదారులకు మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఆక్రమించుకున్న భూమికి ప్రహరీ నిర్మిస్తున్నా చర్యలు పంచాయతీ తరపున ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడడంతో పాటు తప్పుడు పత్రాలను సృష్టించి ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

# మహనీయులపై నిర్లక్ష్యమేల?



మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దళిత సంఘాల నేతలు (ఫైల్)

- మంత్రి ఆదేశాలిచ్చినా స్థలం చూపని రెవెన్యూ అధికారులు
- అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ భవనాలకు స్థలం, నిధులు కేటాయించాలని డిమాండ్

**మహేశ్వరం:** రాజకీయ నాయకులు, అధికారులు దళితులకు చెందాల్సిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఇవ్వకుండా తమను ఓటు బ్యాంకు పరంగానే వాడుకొని వదిలేస్తున్నారని దళిత సంఘాల నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేస్తామని మంత్రి సబితారెడ్డి ఇచ్చిన హామీ కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితులను ఓట్ల పరంగా వాడుకొని మా సంక్షేమం, అభివృద్ధి మరిచారని వాపోతున్నారు. మండల కేంద్రంలో అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులను మంత్రి సబితారెడ్డి మంజూరు చేస్తున్నారు. మండలంలో ఉన్న 31 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీకి చెందిన దళితులు మండల కేంద్రంలో బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి తహసీల్దార్, సర్వేయర్‌తో మాట్లాడి మన్సాన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలం గుర్తించి భవనానికి ఇవ్వాలని ఆదేశించారు. అయినా అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప స్థలం చూపడం లేదని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి సబితారెడ్డి అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ భవనాలకు స్థలం కేటాయించాలని బీఆర్‌ఎస్, కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన దళిత నేతలతో పాటు దళిత సంఘాలు కోరుతున్నారు. స్థలం ఇవ్వకుంటే వచ్చే ఎన్నికల్లో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు.

### ఎకరా స్థలం కేటాయించాం




అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ భవన్ నిర్మాణానికి మన్సాన్‌పల్లి రెవెన్యూ సర్వే నంబర్ 136లో ఒక ఎకరా ప్రభుత్వ భూమిని మంత్రి సబితారెడ్డి ఆదేశానుసారం కేటాయించి గ్రామ పంచాయతీ కార్యదర్శికి ప్రొసీడింగ్ పత్రం అందజేశాం. ఆ భూమిని రామచంద్రగూడకు చెందిన గిరిజనులు సాగు చేసుకుంటున్నారు. భూమిని ఖాళీ చేయాలని పలుమార్లు కబ్జాలో ఉన్న రైతుకు చెప్పాం. రైతు వినకపోతే పోలీసుల సహాయంతో భూమిని స్వాధీనం చేసుకొని స్థలం అప్పగిస్తాం.

– మహమూద్ అలీ, తహసీల్దార్, మహేశ్వరం

## నేల పరిరక్షణ అందరి బాధ్యత

**కమ్లేశ్ పటేల్**



ఒప్పంద పత్రాలను చూపిస్తున్న పాల్‌లూ, కమ్లేశ్ పటేల్

**నందిగామ:** రోజురోజుకూ కలుషిత వాతావరణం పెరుగుతున్న తరుణంలో నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ గురుజీ, గ్లోబల్ గైడ్ కమ్లేశ్ పటేల్ అన్నారు. మండల పరిధిలోని కన్హా శాంతివనంలో మంగళవారం 4 ఫర్ 1000 ఇన్నోవేషన్ ఎగ్జిక్యూటివ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫైల్‌పై ఇరువర్గాల వారు సంతకాలు చేశారు. అనంతరం కమ్లేశ్ పటేల్ మాట్లాడుతూ.. వాతావరణ పరిరక్షణ, ఆహార భద్రతపై అగ్రిమెంట్లు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. 4 ఫర్ 1000 ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ పాల్ మాట్లాడుతూ.. మృత్తిక సంరక్షణపై హార్ట్‌ఫుల్ నెస్‌తో ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు.

# ఆధునిక పద్ధతితో సాగు.. లాభాల బాగు

**జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సునంద**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

**మంచాల:** గ్రామాల్లో మూస పద్ధతిలో కాకుండా ఆధునిక పద్ధతిలో పంటలను సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సునంద అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆరుట్లలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో చాలా మంది రైతులు వరి పంటనే అధికంగా పండిస్తున్నారని అన్నారు. అధిక లాభాలు గడించే పండ్ల తోటలు, కూరగాయ పంటలు సాగు చేయాలన్నారు. అప్పుడే రైతులు అధిక లాభాలు పొందుతారని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజన (వాటర్ షెడ్‌డెవలప్‌మెంట్ కంపోనెంట్) పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, కూరగాయ పంటల పందిర సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మామిడి, జామ, నిమ్మ, బత్తాయి, సపోట, డ్రాగన్ ఫ్రూట్, మునగ తోటలకు అన్ని రకాల కూరగాయ పంటల పందిర సాగుకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. రైతులు ముందుకు వచ్చి పండ్ల తోటల పెంపకానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద గోతులు తీయించడం , మొక్కలు నాటించడం , మొక్కల సాగుకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అయిల్‌పామ్స్ పండించడానికి ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా డ్రిప్స్, ఇతరులకు 90 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఆసక్తి గల రైతులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి నీరజ, ఎంపీడీఓ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం క్లస్టర్ ఏపీడీ సక్రియానాయక్, వాటర్ షెడ్ పీఓ చందన హార్టికల్చర్ అధికారి కనక మహాలక్ష్మి, ఏపీఓ వీరాంజనేయులు, ఈసీ విమల, ఏఈఓ లింగస్వామి, ఆరుట్ల , జాపాల ఎంపీటీసీ సభ్యులు చీరాల రమేష్, లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాష, రైతులు పాల్గొన్నారు.